సాక్షి ఏలూరు

బుధవారం । 13 । ఆగస్టు । 2025



ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

భీమవరం (ప్రకాశంచౌక్): సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు జిల్లాలోని డిపోలలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.



14న వాలీబాల్ జట్ల ఎంపిక

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అండర్-15 వాలీబాల్ జట్ల ఎంపిక ఈ నెల 14న ఏలూరు అల్లూరి సీతా రామరాజు స్టేడియంలో జరుగుతుంది.



వైభవంగా గణపతి హోమం

పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన హోమంలో 13 మంది దంపతులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

వైఎస్ జగన్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

సాక్షి, భీమవరం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం భీమవరం రానున్న నేపథ్యంలో హెలీప్యాడ్ ప్రాంతాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చినమిల్లి వెంకటరాయుడు మంగళవారం పరిశీలించారు. వీఎస్ఎస్ గార్డెన్స్‌లో జరగనున్న ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యేందుకు జగన్ వస్తున్న విషయం తెలిసిందే. జననేతకు స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు, అభిమానులు హెలీప్యాడ్ నుంచి వేదిక వరకూ ఫ్లెక్సీలతో ముంచెత్తారు.

సామాజిక తనిఖీల పేరిట అన్యాయం



డ్వామా పీడీకి వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): కొల్లేరు ప్రాంత ప్రజలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి పనులు రాబోయే కాలంలో జరుగుతాయో లేదో అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ఆరోపించారు. మంగళవారం డ్వామా పీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు పూర్తయిన సంవత్సరం తర్వాత వచ్చే సామాజిక తనిఖీల పేరుతో రూ.లక్షలు రికవరీలు రాయడం వలన మేట్లకు, ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. సామాజిక తనిఖీలను పని ప్రదేశాలలో జరపాలని, రికార్డుల వెరిఫికేషన్ పనులు జరుగుతున్న సమయంలోనే జరపాలని కోరారు.

ఉచిత ప్రయాణానికి ఏర్పాట్లు పూర్తి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఈ నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి షేక్ షబ్నం తెలిపారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి మొత్తం 177 బస్సులు ఉచిత ప్రయాణానికి అనుమతించనున్నట్టు తెలిపారు.

కూటమి పాలనలో ఎస్సీలపై దాడులు

- వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశంలో నేతల మండిపాటు
- కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి: డీఎన్నార్





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్‌బాబు, చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు డీఎన్నార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు జయప్రకాష్, కొఠారు అబ్బయ్య చౌదరి, తెల్లం బాలరాజు, కంభం విజయరాజు తదితరులు, సభకు హాజరైన ఎస్సీ సెల్ నాయకులు

ఏలూరు (టూటౌన్): అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించే రోజు దగ్గరలోనే ఉందని వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అన్నారు. ఏలూరు ఇండ్రిగగూడెంలోని సుఖీభవ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్ అధ్యక్షతన మంగళవారం జరిగింది.

ప్రజలను వంచిస్తున్న చంద్రబాబు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర ప్రచార విభాగ అధ్యక్షులు కాకుమాను రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీల మధ్య సామాజిక వర్గాల పేరుతో గొడవలు సృష్టించేందుకు కూటమి నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని గద్దె నెక్కి అవసరం తీరాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. ఇచ్చిన హామీని పూర్తిగా అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు.

నిరుద్యోగ భృతి ఎక్కడ?

వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడంతో పాటు ఎన్నికల ముందు పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారన్నారు. ఎస్సీలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని నిజంగా టీడీపీకి చిత్త శుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ఏలూరు నియోజకవర్గం ఇన్‌చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్, దెందులూరు ఇన్‌చార్జ్ కొఠారు అబ్బయ్య చౌదరి, పోలవరం ఇన్‌చార్జి తెల్లం బాలరాజు, చింతలపూడి ఇన్‌చార్జి కంభం విజయరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు అందజేస్తామని, మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేస్తామని ప్రకటించిందని, అధికారం చేపట్టి 14 నెలలు కావస్తున్నా ఇంత వరకు వాటి ఊసే లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో నిత్యం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగనన్న దళిత ఫోర్స్‌ను ప్రారంభించారు. సమావేశంలో రాష్ట్ర ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధులు మున్నుల జాన్ గురునాథం, ఇంజేటి నీలిమ, కత్తుల రవికుమార్, మోటార్ ఏసుబాబు, జెడ్పీటీసీలు నిట్టా నీలా నవకాంతం, నీరజ, ఏలూరు మహిళా విభాగం అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల, కైకలూరు మహిళా విభాగం అధ్యక్షురాలు దున్న బేబీ, ఎస్సీ సెల్ నాయకులు నిట్టా గంగరాజు, పల్లెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు ఏడేళ్ల జైలు

ఏలూరు (టూటౌన్): అదనపు కట్నం వేధింపులకు పాల్పడటంతో తీవ్ర మనస్తాపానికి గురైన భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసులో నిందితుడైన భర్తకు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ ఏలూరు 5వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ మంగళవారం తీర్పును వెలువరించారు. జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం దెందులూరు మండలం చల్లచింతలపూడికి చెందిన శిరీషకు లింగపాలెం మండలం కలరాయనగూడెంకు చెందిన చల్లగొల్ల రాంబాబుతో 2004లో వివాహమైంది. వివాహ సమయంలో రూ.5లక్షలు కట్నంగా ఇచ్చారు. వీరికి ఒక పాప పుట్టింది. కాపురం కొంత కాలం సజావుగా సాగినా ఆ తరువాత భార్యకు పుట్టింటి వాళ్లు ఇస్తామన్న ఎకరన్నర పొలం అమ్మి డబ్బు ఇవ్వాలని రాంబాబు శిరీషను వేధింపులకు గురిచేశాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శిరీష 2007 జూలైలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చనిపోయే సమయానికి ఆమె వయస్సు 22 సంవత్సరాలుగా కాగా ఏడాదిన్నర వయస్సు ఉన్న కుమార్తె ఉంది. దీనిపై అప్పట్లో ధర్మాజీగూడెం పోలీస్‌స్టేషన్‌లో రాంబాబుతో పాటు అతని తల్లిదండ్రులు, ఆడపడుచులు మొత్తం ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ముద్దాయి రాంబాబుపై నేరం రుజువు కావడంతో ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి మురళీకృష్ణ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈకేసులో మిగిలిన ఆరుగురిని నిర్దోషులుగా విడుదల చేశారు.

వేతనాల కోసం నేడు ధర్నా

ఏలూరు (టూటౌన్): జిల్లాలోని ఉపాధి కూలీలకు గత పది వారాలుగా చెల్లించాల్సిన కూలీల బకాయిలు తక్షణం చెల్లించాలని కోరుతూ ఈ నెల 13న ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి వేతనాలు బకాయి ఉన్న కూలీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

రోడ్డు దాటుతూ.. ఇద్దరు మృతి



మృతుడు శ్రీరామమూర్తి

ద్వారకాతిరుమల: మండలంలోని జాతీయ రహదారిపై జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం. కామవరపుకోట మండలం నారాయణపురంనకు చెందిన పలగాని శ్రీరామమూర్తి(36) మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు నిమిత్తం తన స్నేహితుడితో కలసి సోమవారం రాత్రి దూబచర్లకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో లక్ష్మీనగర్ వద్ద కారు దిగి, వాటర్ బాటిల్ కొనుగోలు చేసి రోడ్డు దాటుతుండగా, రాంగ్ రూట్‌లో కప్పలకుంట వైపు నుంచి వేగంగా వెళుతున్న ఒక లారీ శ్రీరామమూర్తిని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రుడిని స్నేహితుడు హుటాహుటీన ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య శ్రావణి ఇచ్చిన ఫిర్యాదుపై ద్వారకాతిరుమల ఏఎస్సై అమీర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. అలాగే లైన్ గోపాలపురం వద్ద మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని 70 ఏళ్ల వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం హైవే సిబ్బంది మృత దేహాన్ని ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఉద్యోగులను ఇబ్బంది పెట్టేలా పీ4 పథకం

ఏలూరు (టూటౌన్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బంది కలిగించేలా, సంపన్నులకు లాభం చేకూర్చేలా పీ4 పథకం ఉందని, పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే భూమి పంచాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మంగళవారం మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకపక్క జీతాలు సక్రమంగా ఇవ్వకుండా, పెంచాల్సిన వేతనాలు పెంచకుండా అనేక ఇబ్బందులు పెడుతూ మరో పక్క పీ4 బాధ్యత మీదేనని ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. దారిద్ర రేఖకు దిగువనున్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకొని ఆ బాధ్యతను ఉద్యోగ, ఉపాధ్యాయులపై నెట్టివేయడం ఏంటని ప్రశ్నించారు. ఆగిరిపల్లి మండలంలో 300 ఎకరాలు భూమిని పరిశ్రమల పేరుతో పారిశ్రామికవేత్తలకు అప్పనంగా కట్టబెట్టే పని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. మంత్రి కొలుసు పార్థసారథి కుమారుడు నితిన్ కృష్ణకు బయో ప్లాంట్ నిర్మాణం కోసం 45 ఎకరాలు కేటాయించారన్నారు. కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున పీ4లో 10 కుటుంబాలకు రూ. 20 లక్షలు ఇచ్చి.. రూ. 11 కోట్ల విలువైన భూములను దోచుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అసైన్డ్ భూములను కుటుంబానికి ఎకరం చొప్పున పంచి, వారు వ్యవసాయం చేసుకునేలా రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఉద్యాన వర్సిటీ ఎంఓయూలు



ఎంఓయూ పత్రాలతో వర్సిటీ వీసీ గోపాల్ తదితరులు

తాడేపల్లిగూడెం: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం మంగళవారం నాలుగు ప్రముఖ సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంది. బయో ప్యాక్ ఇన్పుట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, జినోమిక్స్ సీఎఆర్ఎల్ ప్రైవేట్ లిమిటెడ్, సిస్ ఇన్నోవా ఎంటర్‌ప్రైజస్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో ఎంఓయూ చేసుకున్నారు. ఉద్యానవన సాగు మొక్కల ఆరోగ్యం, పంట కోత తర్వాత సాంకేతికతను బలోపేతం, డ్రోన్లు, జీపీఎస్ ఆధారిత ఉత్పత్తులు, ఇమేజ్ ప్రాసెసింగ్, నానో టెక్నాలజీ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం, శాస్త్రీయ పురోగతిలకుగాను ఈ ఒప్పందాలు జరిగాయి. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కె.ధనుంజయరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ కె.గోపాల్, సంస్థల ప్రతినిధులు కేఎల్ఎన్.రెడ్డి, సి.యువరాజ్, డాక్టర్ రత్నగిరి పోలవరపు, జీయూ మహేష్ పాల్గొన్నారు.

రీసర్వే పనులు వేగవంతం

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలో రీ సర్వే పనులను వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు తెలిపారు. సచివాలయం నుంచి రీ సర్వే, అన్నదాత సుఖీభవ తదితర కార్యక్రమాలపై కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.వెట్రిసెల్వి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రీ సర్వే పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులను వేగవంతం చేస్తున్నామని, రైతుల నుంచి అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

ఉపాధ్యాయుడిపై చర్యలకు ఆదేశం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): అక్రమంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ నాగమణి ఆదేశించారు. ఉంగ్రాజవరం మండలం పసలపూడి ఎంపీయూపీ స్కూల్‌లో పీఎస్‌హెచ్‌ఎంగా పని చేస్తున్న పాలమూరు వీరాంజనేయులు గతం జూన్ 7న తీసుకున్న రివర్షన్‌ను ఉన్నతాధికారులకు తెలపకుండా తిరిగి పదోన్నతి పొందారని, ఈ కారణంగా అతనిపై చర్యలు తీసుకోవాలని తణుకుకు చెందిన ఇందుగపల్లి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో వీరాంజనేయులుకు విద్యాశాఖాధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆర్‌జేడీకి కూడా ఫిర్యాదు చేయడంతో వీరాంజనేయులుపై చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో మనస్తాపంతో ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల వివరాల ప్రకారం యర్రంపేటకు చెందిన సంగసం పరిమళ (23), భర్త శ్రీరాములు ఆరు నెలల క్రితం బయ్యనగూడెం వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలోకి కూరగాయలు కోయడానికి కూలి పనులకు వెళ్లారు. కూలి సరిపోవడం లేదని పెంచాలని పరిమళ మేస్త్రిని, రైతును అడిగినా ఒప్పుకోలేదు. ఈ విషయం భర్తకు చెప్పగా ఇష్టమైతే పనికి వెళ్లు.. లేకపోతే మానేమని అన్నాడు. దీంతో మనస్తాపానికి గురైన పరిమళ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
ఏలూరు బ్రాంచి, ఏలూరు జిల్లా. ఫోన్ : 08812-248499

సీల్డ్ టెండర్లు మరియు వేలం
(SARFAESI చట్టం రూల్ 9(1) క్రింద నోటీసు)

SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 19-07-2024 న రూ.5,75,536/- (అక్షరములా అయిదు లక్షల డెబ్బయి అయిదు వేల అయిదు వందల ముప్పయి ఆరు రూపాయలు మాత్రమే) తేది 30-06-2024 నాటికి దర్శిలా వడ్డీ మరియు ఖర్చులతో చెల్లించవలసినదిగా 1) శ్రీమతి అన్నందాసు సామ్రాజ్యం (మరణించారు), W/o. అన్నందాసు ఎస్.ఆర్.కె. సత్యనారాయణ మూర్తి (లేటు), 2) శ్రీ అన్నందాసు శివరామకృష్ణ సత్యనారాయణ మూర్తి (మరణించారు), S/o. వెంకటేశ్వరరావు (లేటు), 3) శ్రీ అన్నందాసు వెంకట కనక నాగరాజు, S/o. అన్నందాసు శివరామకృష్ణ సత్యనారాయణ మూర్తి (లేటు) (వ. నెం. 3, వ నెం. 1 & 2 కు లీగల్ రిప్రజెంటేటివ్స్ / లీగల్ హైయర్స్ మరియు కో-ఆబ్లిగెంట్స్‌గా ఉన్నారు) వారికి నోటీసులు ఇచ్చియున్నారు. మరియు SARFAESI చట్టంలోని 13(4) క్రింద తే 03-10-2024 దీన ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్, ఏలూరు బ్రాంచి, ఏలూరు వారికి తనఖా పెట్టిన ఈ దిగువ సుదహరించిన స్థిరాస్తిని SARFAESI చట్టం సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ స్వాధీనం చేసుకున్నారు. మరియు "ఎక్కడ వున్నది అక్కడ, ఎలా వున్నది అలాగ" వేలం వేయుటకు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరు జిల్లా, ఫోన్ నెం. 08812-248499వద్ద తేది 24-09-2025 ఉదయం 10-00 గంటలకు సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం ద్వారా అమ్ముటకు ఈ దిగువ సంతకం చేసిన అధీకృత అధికారి నిర్ణయించినారు.

సీల్డు టెండర్లు ఓపెన్ చేయు తేది : 24-09-2025 బుధవారం ఉదయం 10-00 గంటలకు
సీల్డు టెండర్లు మరియు వేలం వేయు స్థలం : ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరు, ఏలూరు జిల్లా

తనఖా ఆస్తి వివరములు	బకాయి మొత్తం (రూ.) 31-07-2025 తేది నాటికి	రిజర్వు ధర రూ.	బయానా రూ. (EMD 10%)
ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు గ్రామం, అంజనేయస్వామి గుడి ప్రక్కన, ఎ.పి.హెచ్.బి. కాలనీలోని	4,48,784/-	13,50,000/-	1,35,000/-

ఎల్.ఐ.జి.-II-111, పాత డోర్ నెం. 14-83, కొత్త డోర్ నెం. 13-139 లోని ఆర్.ఎస్. నెం. 589 గాగల ఆర్.సి.సి. స్లాబ్ బిల్డింగ్.
హద్దులు : తూర్పు : 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఎల్.ఐ.జి.-II, ఇంటి నెం. 110, పడమర : ఎల్.ఐ.జి.-II, ఇంటి నెం. 117, ఉత్తరం : ఎల్.ఐ.జి.-II, ఇంటి నెం. 112, **విస్తీర్ణం : 111.11 చ॥గజములు**

నియమ నిబంధనలు :

1. వేలంలో పాల్గొనేందుకు కాగోరు బిడ్డర్లు తిరిగి చెల్లించబడే డిపాజిట్ (EMD) ను ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరు పేరున చెల్లించబడేలా పే-ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి. కృతార్థులైన బిడ్డర్ల విషయంలో సదరు డిపాజిట్ సర్దుబాటు చేయబడును. అధీకృత అధికారిచే వేలం అమ్మకం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు పే-ఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా బిడ్‌ను సీల్డ్ కవర్‌లో ఉంచి తేది 23-09-2025 సాయంత్రం 6-00 గంటలలోగా పైన తెలిపిన బ్రాంచి నందు దాఖలు చేయాలి.
2. బయానా కోసం పే-ఆర్డర్/ డి.డి. లేకుండా దాఖలు చేసిన బిడ్ ఖచ్చితంగా తిరస్కరించబడును.
3. ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను / ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా వేలం అమ్మకమును వాయిదా వేయుటకు / పోస్ట్‌పోన్ చేయుటకు, / రద్దు చేయుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. బిడ్లు తిరస్కరించబడితే, ప్రైవేటు ఒప్పందం ద్వారా ఆస్తుల అమ్మకం కోసం ఏ టెండర్ల దారులతోనైనా లేదా కాగోరు బిడ్డర్లతో నైనా లేదా ఇతర పార్టీలతోనైనా అధీకృత అధికారి సంప్రదింపులు జరిపి ఆస్తిని అమ్మకము చేయవచ్చును.
4. అత్యధిక బిడ్డరుకు ఆస్తిని విక్రయించబడును.
5. పైన పేర్కొన్న ఆస్తిని తెలియజేసిన రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడదు.
6. బిడ్/ ఆఫరు అధీకృత అధికారిచే అంగీకరించబడితే, బిడ్‌లో అత్యధిక అమ్మకం ధర ఆఫర్ చేసిన కృతార్థులైన బిడ్డరు అమ్మకం ధరలో బిడ్ మొత్తం (బయానాతో సహా) లో 25% మొత్తమును వెంటనే అదే రోజున అధీకృత అధికారికి చెల్లించాలి. ఆ విధంగా చేయడంలో విఫలమైతే, బయానా మొత్తం తిరిగి చెల్లించబడదు. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును.
7. కృతార్థులైన బిడ్డరు అమ్మకం నిర్ధారించబడిన 15వ రోజులోగా లేదా అంతకంటే ముందుగా బిడ్ మొత్తంలో మిగిలిన 75% మొత్తమును పే-ఆర్డర్/ డిడి/ క్యాష్ రూపములో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరులో చెల్లించవచ్చును. బిడ్ మొత్తంలోని మిగిలిన 75% మొత్తం నిర్ణీత గడువులోగా అనగా అమ్మకం నిర్ధారించబడిన తేది నుండి 15 రోజులలోగా చెల్లింపు జరుపకపోతే డిపాజిట్ మొత్తం (బయానాతో సహా బిడ్ మొత్తంలో 25%) తిరిగి చెల్లించబడదు. మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. మరియు డిఫాల్ట్ అయిన కొనుగోలుదారు తదుపరి విక్రయించబడే ఆస్తి లేదా అందులోని ఏ భాగం పైన నైనా అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు.
8. బ్యాంక్‌చే అమ్మకం నిర్ధారించబడిన మీదట మరియు చెల్లింపు నిబంధనలు పాటించినట్లయితే, అమ్మకం అధికారాలు వినియోగించుకునే అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ చట్టం 2002 క్రింద గల నియమాల ప్రకారం కొనుగోలుదారుని పేరున అమ్మకపు సర్టిఫికెట్ జారీ చేస్తారు.
9. ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ ఆ విధంగానే మరియు ఉన్నవి ఉన్నట్లుగానే" స్థితిలో మరియు సెక్యూరిటైజేషన్ చట్టం 2002లో నిర్దేశించిన నిబంధనలకు లోబడి విక్రయించబడును.
10. ఆసక్తిగల పార్టీలు/ బిడ్డర్లు వేలం అమ్మకం కోసం ఉంచబడిన ఆస్తిని బ్రాంచి పనిచేయబడిన సమయంలో బ్రాంచి మేనేజర్ అనుమతితో తనిఖీ చేసుకోవచ్చును. వాటి కోసం వారు బ్రాంచి మేనేజర్ ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరు వారిని సంప్రదించవచ్చును.
11. కృతార్థులైన బిడ్డరు వర్తించు విధంగా / చెల్లించతగు కన్వేయన్స్, రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, పన్నులు, చట్టబద్ధమైన బకాయిలు మొ॥ చెల్లించబడు అన్ని చార్జీలను ప్రత్యేకంగా బిడ్డరు భరించవలెను.
12. బ్యాంక్ నిర్ధారణకు లోబడి అమ్మకం/ వేలం ఉంటుంది.
13. వేలం వేయబడిన ఆస్తికి సంబంధించి ఏదైనా చార్జ్, లీన్, తాకట్టు, రుణభారాలు, ఆస్తిపన్ను లేదా ప్రభుత్వానికి లేదా ఏ సంస్థకైనా ఏమైనా ఇతర బకాయిలు ఉంటే అధీకృత అధికారి బాధ్యత వహించరు.
14. వారి బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే, పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం నిర్వహిస్తూ పైన పేర్కొన్న రుణంనకు సంబంధించిన రుణగ్రహీత / గ్యారంటరుకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
15. వేలం ప్రక్రియ ద్వారా ఆస్తుల అమ్మకం సంపూర్ణం కాకపోతే SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా బ్యాంక్ అమ్మకమునకు వర్తింపజేస్తుంది.
16. అధీకృత అధికారిచే తెలియజేయబడిన వివరాలు అతని పరిజ్ఞానం మేరకు మరియు రికార్డుల ప్రకారం ఉన్నాయి. ఏదైనా పొరపాటు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా వదిలివేసిన దానికి సంబంధించి అతను బాధ్యత వహించడు.
17. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు అయిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా అన్ని బకాయిలు ఒకవేళ ఆస్తి అమ్మకమునకు నిర్ణయించిన తేదీలోగా ఏ సమయంలోనైనా పై పేరుగల రుణగ్రహీత / సహ రుణగ్రహీత / లీగల్ హెయిర్స్ తీర్చినట్లయితే అప్పుడు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తి విక్రయించబడదు. మరియు కాగోరు బిడ్డర్ల నుండి స్వీకరించబడే అన్ని బిడ్లు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ పక్షాన ఎటువంటి బాధ్యత / క్లెయిమ్ లేకుండా వారికి వాపసు ఇవ్వబడును.
18. ఆఫర్ ఫారంతో సహా కాగోరు బిడ్డరు ఆదాయ పన్ను శాఖచే జారీచేయబడిన PAN కార్డ్ కాపీ మరియు అతని / ఆమె గుర్తింపు రుజువు మరియు నివాస రుజువు అంటే ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥ వాటి కాపీ కూడా జతచేయాలి.

తేది : 12-08-2025, ఏలూరు — అధీకృత అధికారి, ఏలూరు బ్రాంచి

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), మెలోడి సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020, ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్ ఐడి: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 29.08.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 29.08.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 28.08.2025, సా॥ 04.00 గం॥ లోపు**

ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు
శ్రీ రసమల్లపూడి శ్రీనివాసరావు, తండ్రి: లేటు వెంకటేశ్వరరావు మరియు శ్రీ చక్కా మల్లిఖార్జునరావు, తండ్రి: వరప్రసాద్	రూ. 361.41 లక్షలు	పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-జిల్లా, పెందులూరు మండలం, గోపన్నపాలెం గ్రామ పంచాయతీ, వీరవరం గ్రామం, ఆర్.ఎస్ నెం. 108/5, (1 నుండి 25 బటిలు), ప్లాట్ నెం.లు. 33 నుండి 57 వరకు (మొత్తం 25 ప్లాట్లు) కలిపి మొత్తం విస్తీర్ణం 6404.60 చ॥గ॥లు ఖాళీ స్థలం (లేఅవుటు) యావత్తు. సేల్ డీడ్ నెం.1920/2012 ద్వారా శ్రీ రసమల్లపూడి శ్రీనివాసరావు, కోలం శ్రీనివాసరావు మరియు చక్కా మల్లిఖార్జునరావు పేరున రిజిస్టర్ అయినవి. హద్దులు డీడ్ ప్రకారం.

లాట్ వివరాలు	రిజర్వు ధర	ధరావత్తు (ఇ.ఎం.డి)
లాట్ నెం.1 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.33 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.56 లక్షలు	రూ. 0.46 లక్షలు
లాట్ నెం.2 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.34 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.56 లక్షలు	రూ. 0.46 లక్షలు
లాట్ నెం.3 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.35 లోని 298.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.56 లక్షలు	రూ. 0.46 లక్షలు
లాట్ నెం.4 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.36 లోని 300.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.59 లక్షలు	రూ. 0.46 లక్షలు
లాట్ నెం.5 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.37 లోని 140.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1.89 లక్షలు	రూ. 0.19 లక్షలు
లాట్ నెం.6 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.38 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.67 లక్షలు	రూ. 0.37 లక్షలు
లాట్ నెం.7 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.39 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.8 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.40 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.84 లక్షలు	రూ. 0.39 లక్షలు
లాట్ నెం.9 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.41 లోని 260.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.74 లక్షలు	రూ. 0.38 లక్షలు
లాట్ నెం.10 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.42 లోని 226.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.47 లక్షలు	రూ. 0.35 లక్షలు
లాట్ నెం.11 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.43 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.12 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.44 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.13 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.45 లోని 340.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.20 లక్షలు	రూ. 0.52 లక్షలు
లాట్ నెం.14 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.46 లోని 286.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.12 లక్షలు	రూ. 0.42 లక్షలు
లాట్ నెం.15 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.47 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.16 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.48 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.17 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.49 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.84 లక్షలు	రూ. 0.39 లక్షలు
లాట్ నెం.18 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.50 లోని 320.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.61 లక్షలు	రూ. 0.47 లక్షలు
లాట్ నెం.19 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.51 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.20 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.52 లోని 266.66 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.08 లక్షలు	రూ. 0.41 లక్షలు
లాట్ నెం.21 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.53 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.46 లక్షలు	రూ. 0.35 లక్షలు
లాట్ నెం.22 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.54 లోని 138.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1.86 లక్షలు	రూ. 0.19 లక్షలు
లాట్ నెం.23 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.55 లోని 155.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 2.10 లక్షలు	రూ. 0.21 లక్షలు
లాట్ నెం.24 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.56 లోని 225.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.24 లక్షలు	రూ. 0.33 లక్షలు
లాట్ నెం.25 : సర్వే నెం: ఆర్.ఎస్. నెం.108/5, విస్తీర్ణం: ప్లాట్ నెం.57 లోని 240.00 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.46 లక్షలు	రూ. 0.35 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 22.08.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7095199455, 8332956773

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విశాఖపట్నం వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013591 కు తేది: 28.08.2025, సా॥ 04.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అది వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అది కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 11.08.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్